పార్కు స్థలం కాపాడాలి

కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాసనగర్ కాలనీ వాసులు

మేడ్చల్, డిసెంబర్ 24 : మేడ్చల్ మున్సిపల్ పరిధిలో పార్కు స్థలాన్ని కాపాడాలని శ్రీశ్రీనివాసనగర్ కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు కమిషనర్ నాగిరెడ్డిను కౌన్సిలర్ వీరమల్ల మానస శ్రవణ్‌లతో కలిసి మంగళవారం వనితి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 74లో శ్రీశ్రీనివాసనగర్ పేరిట లే అవుట్ చేసి ప్లాట్ నెంబర్ 52ను పార్కు స్థలంగా అప్పటి గ్రామ పంచాయతీకి అప్పజెప్పారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు ఉన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న భక్తులు

మల్కాజిగిరి, డిసెంబర్ 24: అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం అల్వాల్‌లోని ఆలయంలో మహా పూర్ణాహుతి, చక్రస్నానం, స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశపాయంపర్య ధర్మకర్త పరాంకుశం, మాధవాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, భక్తులు వేణు, శ్రీధర్, లక్ష్మీనారాయణ, రామానుజయ, జయరాములు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు జీతాలు పెంచాలి

మల్కాజిగిరి, డిసెంబర్ 24: ఆశవర్కర్ల నెలకు రూ.18వేల ఫిక్స్డ్ వేతనాలు చెల్లించాలని మండల సీఐటీయూ కార్యదర్శి నర్సింగరావు కోరారు. మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలో 31 వరకు జరిగే బస్ యాత్ర పోస్టర్‌ను నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల జిల్లా అధ్యక్షురావు హేమలత, వసంత, హేమలత, ఆశలత, రాజ్యలక్ష్మి, సుమలత, శశికళ, సమ్రత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తాలో బస్సుయాత్ర పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యం



పీర్జాదిగూడలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి భూమి పూజ

మేడ్చల్, డిసెంబర్ 24: ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం రెండు కండ్లుగా మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ అమర్‌సింగ్ అన్నారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని 7, 9, 10, 21, 24వ డివిజన్లలో రూ.2 కోట్ల 36 లక్షల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే నంబర్ వన్ కార్పొరేషన్‌గా పీర్జాదిగూడను తీర్చిదిద్దుతామన్నారు. అన్ని డివిజన్లలో ప్రజలకు మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దశలవారీగా అన్ని వార్డులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, డీఈ సాయినాథ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ దయాకర్‌రెడ్డి, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సీఎంఆర్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 24: క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మర్రి మంగళవారం పంపిణీ చేశారు. అల్వాల్ డివిజన్‌కు చెందిన డేనియల్, శ్రీనివాసరావు, వెంకటాపురం డివిజన్‌కు చెందిన చంద్రశేఖర్ పిళ్లై, మహేశ్వర్ రావు, రామ్‌కుమార్ గౌడ్, నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన యాదగిరి, మైఖేల్, ప్రసన్న, మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన సాయిరామ్, శశిరేఖ, ప్రణయ్‌సాగర్, లక్ష్మీ నరసమ్మ, వినాయక్‌నగర్ డివిజన్‌కు చెందిన నర్సింహులు, లక్ష్మమ్మ, వీరబ్రహ్మచారి, మౌలాలి డివిజన్‌కు చెందిన శంకర్‌రావు, ఈస్ట్ ఆనంద్‌బాద్ డివిజన్‌కు చెందిన సంతోష్‌కుమార్, సంగీత, శివ రామ కృష్ణ, గౌతంనగర్‌కు చెందిన వసుంధర, బాలనర్సింహులుకు రూ.9.64లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి మంగళవారం అందజేశారు.

ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బీఎల్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాస్టర్లకు ఎమ్మెల్యే బండారి దుస్తుల పంపిణీ

కాప్రా, డిసెంబర్ 24: ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎల్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ల పాస్టర్‌లకు ఎమ్మెల్యే చేతుల మీ దుగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్‌శేఖర్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి కిరీటం

రామంతాపూర్: నాచారం పోలేరమ్మ ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహానికి 63 తులాల వెండితో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ చేయించిన వెండి కిరీటాన్ని మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పూజలు చేయించిన అనంతరం అందజేశారు. కిరీటానికి బంగారు పూత వేయించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారికి వెండి కిరీటం చేయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్‌యాదవ్, భూపాల్‌రెడ్డి,కట్టబుచ్చన్నగౌడ్, కర్ణ, యుగంధర్,యాదగిరి,సువర్ణ సుగుణాకర్‌రావు, లడ్డుశివ, నర్సింహ, గణేశ్, నర్సింగ్‌రావు, ఆల యచైర్మన్ రాంప్రసాద్ , శివ రాంప్రసాద్ సావిత్రి,ఈశ్వర్, నిర్మలారెడ్డి, శ్రీనివాస్, రాఘవేంద్ర, ఆలయ ప్రధాన పూజారి వేదాంతం నర్సింమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్లనకు శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంకు వినతి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24: ఘట్‌కేసర్ గ్రామ ప్రజల కోరిక మేరకు బాలబాలికల ఉన్నత పాఠశాలలను స్థానిక గురుకుల ఎయిడెడ్ పాఠశాలలో విలీనం చేసి ఆ స్థలాన్ని ఆర్టీసీ బస్టాండ్‌కు కేటాయించాలని కోరుతూమంగళవారం ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

భూ బాధితుల సమస్యలకు త్వరలో పరిష్కారం

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కార్యాలయంలో భూబాధితుల వివరాలు తీసుకుంటున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24: ఘట్‌కేసర్ పట్టణంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన భూ బాధితుల సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం భూ బాధితులకు సంబంధించిన నగదును ఆర్డీవో కోర్టులో ఉన్నందున వారికి త్వరగా ఇప్పించేందుకు బాధితుల నుంచి సీనియర్ న్యాయవాది కొమ్మిడి రాఘవరెడ్డితో కలిసి డాక్యుమెంట్లను మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితుల వివరాలు, ఉన్న స్థలం ఎంత, రోడ్డు విస్తరణలో కోల్పోయిన స్థలం వివరాలు, మున్సిపల్ ట్యాక్స్, విద్యుత్ బిల్లు, సంబంధిత స్థలం డాక్యుమెంట్, బ్యాంక్ అకౌంట్ పాసుబుక్ తీసుకున్నారు.

అన్ని వివరాలను ఆర్డీవోకు అందజేసి కోర్టులో రూ.8 కోట్ల నిధులను త్వరలో ఇప్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులు గౌడ్, అనురాధ, మల్లేష్, నర్సింగ్ రావు, నాయకులు దేవేందర్ ముదిరాజ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామంలో అభివృద్ధి పనుల పరిశీలన

నారపల్లిలోని వైకుంఠధామంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్,డిసెంబర్24: పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని వైకుంఠధామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ బి.కొండల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు.మున్సిపాలిటీ నిధులు రూ.45లక్షలతో నిర్మిస్తున్న ఈ వైకుంఠధామంలో దహన వాటిక, లైట్ల ఏర్పాటు,నీటి సౌకర్యం,మహిళలకు, పురుషులకు వేరువేరుగా స్నానపు గదుల ఏర్పాటు పనులను చైర్మన్ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని ఆయన కోరారు.స్థానిక కౌన్సిలర్లు,ప్రజలు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలో విద్యుత్ వైర్లు చోరీ

శామీర్‌పేట, డిసెంబర్ 24: మూడుచింతలపల్లిలోని ఓ షాపులో విద్యుత్ వైర్లు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగు చూసింది. మూడుచింతలపల్లిలో విష్ణురెడ్డి శ్రీబాలాజీ ట్రేడర్స్ మార్డ్‌వెయిర్ షాపు నడిపిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు షెటర్ తాళం విరగొట్టి దాదాపు రూ.3 లక్షల విలవ చేసే సుధాకర్ వైర్ బెండల్స్‌ను, సామగ్రి, సీసీ కెమెరా హార్డ్‌డిస్క్‌ను ఎత్తుకెళ్లారు. విషయాన్ని గమనించి నిర్వాహకుడు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్స్, సీసీ కెమెరాల సహాయంతో దర్యాప్తు చేపడుతున్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24: దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించి రైతులను అప్పుల పాలు చేస్తుందని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లో రైతు సమన్వయ సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి సభ్యుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంజీవరెడ్డి, శంకరప్ప, మాజీ ఎంపీటీసీ రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధే ధ్యేయం

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న కౌన్సిలర్ మణికంఠగౌడ్.

మేడ్చల్, డిసెంబర్ 24: మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పాలక వర్గం పని చేస్తుందని కౌన్సిలర్ రామన్నగారి మణికంఠగౌడ్ అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం 6వ వార్డులోని బృందావన్ కాలనీలో రూ.10 లక్షలు, పోచమ్మ ఆలయం వద్ద రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండాపుర్ సత్యనారాయణ, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, సంతోష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రమేశ్, శంకర్, బర్ల సంతోష్, బాల నర్సింహ, గిరి, శ్రీనివాస్, శ్యామ్, చింటు, రాములు, లయాక్ అలీ, రఫిక్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 24: ఐదేండ్లుగా నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్లు-కో-అప్షన్ సభ్యులు, ప్రజలకు మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 20 వార్డుల్లో రూ.2 కోట్ల 30 లక్షలతో సీసీ రోడ్డు, అంతర్గత మురికి కాలువల నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చంద్రారెడ్డి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

లక్ష్మాపూర్, లింగాపూర్ తండాలో కలెక్టర్ పర్యటన

శామీర్‌పేట, డిసెంబర్ 24: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్, లింగాపూర్ తండా గ్రామాల్లో మంగళవారం పర్యటించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వద్ద సంబంధిత డాక్యుమెంట్లు, పూర్తి వివరాలను పొందుపరిచే ప్రక్రియలో జాగ్రత్తగా తప్పులు లేకుండా వివరాలను సేకరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వాటిని నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. యాప్‌లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆండ్‌బీ ఈఈ శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ నర్సింహారెడ్డి, ఎంపీడీవో వత్సలాదేవి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

మల్లాపూర్, డిసెంబర్ 24 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కైలాసగిరి బస్తీలోని మహిళా భవన్ స్థలంలో ఉన్న ప్రభుత్వ స్థలం బోర్డును తొలగించి కొందరు వ్యక్తులు ఆక్రమణకు పాల్పడుతున్నారని అట్టివారిపై చర్యలు తీసుకోవాలని ఉప్పల్ తహసీల్దార్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడితో కలిసి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళవారం వినతి పత్రం అందజేశారు.

నేడు పద్మశాలి సంక్షేమ సంఘం వార్షికోత్సవం

కాప్రా, డిసెంబర్ 24: ఏఎస్‌రావునగర్ మార్కండేయనగర్‌లోని కాప్రా పద్మశాలి సంఘం భవనంలో బుధవారం నిర్వహించే 'కాప్రా పద్మశాలిసంఘం 33వ వార్షికోత్సవాని'కి పద్మశాలి కులబాంధవులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కాప్రా పద్మశాలిసంఘం అధ్యక్షులు దార్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రావిరాల ముత్యాలు కోరారు.

ఆధార్ సెంటర్‌లో అధిక డబ్బులు వసూలుపై ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24: ఘట్‌కేసర్ పట్టణంలోని ఆధార్ సెంటర్‌లో ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బొక్కోనిగూడ గ్రామానికి చెందిన కట్ట హరినాథ్‌రెడ్డి స్థానిక తహసీల్దార్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆధార్ సెంటర్‌కు బొక్కోనిగూడ గ్రామానికి చెందిన కట్ట హరినాథ్‌రెడ్డి ఆధార్‌కార్డు కరెక్షన్ కోసం వెళ్లాడు. పని పూర్తి చేసిన అనంతరం రూ.100 తీసుకున్నారు. మొబైల్ నంబర్‌కు రూ.50ముట్టినట్లు మేసేజ్ వచ్చింది.దీంతో రూ.50కి బదులుగా రూ.100 ఎందుకు తీసుకున్నావని అడిగితే అంతే ఉంటుందని, బ్యాంక్ అధికారులే తీసుకోమన్నారని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. కష్టమర్ల నుంచి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్న ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సేవా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

కేంద్రహోంమంత్రిని బర్తరఫ్ చేయాల్సిందే

ఈసీఐఎల్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

కాప్రా, డిసెంబర్ 24: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్.బోస్, సీపీఐ నేతలు జి.దామోదర్‌రెడ్డి, శంకర్‌రావు, ఏఐవైఎఫ్ నాయకులు ధర్మేంద్ర, టి.సత్యప్రసాద్, ఏఐటీయూసీ నేత జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మల్కాజిగిరి, డిసెంబర్ 24: వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం..రిట్రీట్ కాలనీకి చెందిన జగన్మోహన్ కూతురు స్నేహకు సూరారం కాలనీకి చెందిన నవీన్‌రెడ్డితో 2021లో వివాహమైంది. వీరికి ఓ కూతురు పుట్టింది. కూతురు ఆరోగ్యం బాగోలేక పోవడంతో స్నేహ తన కూతురుతో కలిసి పుట్టింట్లో ఉంటుంది. కొన్ని రోజుల తర్వాత నవీన్‌రెడ్డి తల్లిదండ్రులు స్నేహ పుట్టింటికి వచ్చి స్నేహతోపాటు ఆమో తండ్రి జగన్మో హన్ వేధించింది స్నేహ కూతురును తీసుకెళ్లారు.కొద్ది రోజుల తర్వాత స్నేహ తన కూతురును తీసుకునిరావడానికి తండ్రి జగన్మోహన్‌తో కలిసి అత్తింటికి వెళ్లింది. అత్తింటివారు వీరిని అవమానించడంతో పాటు అసభ్యపదాలతో దూషించారు. దీంతో మానసికంగా ఆవేదన చెంది ఈనెల12న ఇద్దరు కలిసి ఆహారంలో విషం కలిపుకొని తీన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు కిమ్స్ దవాఖానకు చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తండ్రి జగన్మోహన్ మంగళవారం మృతి చెందాడు. స్నేహ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విలీన పంచాయతీల సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ పంచాయతీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల సీపీఎం కార్యదర్శి ఎన్ సబిత ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో ఇటీవల విలీనమైన పంచాయతీలు అవుషాపూర్, అంకుషాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘనపూర్, మాదారం గ్రామాల్లో ఎక్కడి సమస్య లు అక్కడే ఉన్నాయని, కనీస అభివృద్ధి నోచుకోవటం లేదని వెంటనే నిధులు కేటాయించి పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో విలీనం అయి తే అభివృద్ధి అవుతాయని భావించామని,కాని పూర్తిగా వెనుకబడి ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, వీధి దీపాలు వెలగటం లేదని, తాగునీటి సరఫరా సరిగ్గా జరగటం లేదని, మట్టి రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వీధులు, రోడ్లు శుభ్రం చేయకపోవటంతో చెత్తాచెదారం పేరుకుపోయి పాములు సంచరిస్తున్నట్ల పేర్కొన్నారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ కార్మికలతో సమానంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఎం సీనియర్ నాయకులు యాదయ్య, మండల సభ్యుడు చంద్రమోహన్ ఉన్నారు.

మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్‌లో మంగళవారంసెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంజూల ప్రకాశ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: వెంకటాపురం డివిజన్‌లోని చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్లాపూర్: మల్లాపూర్‌లోని శ్రీనికేతన్ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

కీసర మండలం రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చర్లపల్లి డివిజన్‌లో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్‌కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కీసర, డిసెంబర్ 24: మండలంలోని చీర్యాల్‌లో ఎన్ఎఫ్‌సీ కుటుంబ సభ్యుల సమక్షంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎఫ్‌సీ ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు రవీంద్రబాబు, శ్యాంరావు, యాదగిరిలు విచ్చేశారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్‌సీ ముదిరాజ్ సంఘం చైర్మన్ సి. రమేశ్‌కుమార్, వైస్ చైర్మన్ ఎన్. ఈశ్వరయ్య, అధ్యక్షులు ఎ. రవీందర్, ప్రధాన కార్యదర్శి బి. ఆంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు జి. సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులు డి. శ్రీనివాస్, జి. కృష్ణ, టి. శివకుమార్, కె. గోపాల్, సహాయ కార్యదర్శులు డి. నవీన్‌కుమార్, ఉన్నారు.